# ఎన్నాళ్ళు ఇంకా?

మల్లాప్రగడ రామారావు

ఆ సాయంకాలం...

"అమ్మా! అన్నయ్యను అమ్మేస్తున్నారా?"

శోభ చిన్న పిల్లేం కాదు. పదో క్లాసు చదువుతూంది. పద్నాలుగేళ్ళుంటాయి. అయినా, వాళ్ళమ్మ నవ్వింది. మేనత్త నవ్వింది. నవ్వుతుంటూనే—'చిన్న పిల్ల. సంబంధాలు స్థిరపరుచుకోవడాలు దానికేం తెలుసు' అనుకుంటూ జాలి పడ్డారు.

గదిలో ముసలాయన, పెళ్ళికూతురు తాత, మూడు వేళ్ళు చూపిస్తున్నాడు— "మాట్లాడరేం? మా వోటు చెప్పేశాను చూస్తున్నారా?" అన్నాడు పెళ్ళికొడుకు తండ్రి మాటకు సమాధానంగా.

"ఇంత అన్యాయమా? ఈ రోజుల్లో ఎస్. ఎస్. ఎల్. సి. చదివిన వాళ్ళ కిస్తున్నారు మూడు వేలు" అంది పెళ్ళి కొడుకు పిన్నమ్మ.

"ఏమిటే, మూడు వేలా? మొన్ననే మా కోడలు తమ్ముడి రెండో కొడుక్కి పెళ్ళి చేశారు. శుభ్రంగా ఆరు వేలు కట్నం, ఆడపడుచు లాంఛనాలు రెండు వేలు, స్టీలుసామాను, కుట్టుమిషను అన్నీ ఇచ్చారు"—పెళ్ళికొడుకు మామ్మ అందుకుంది. ముసలాయన చూపించిన మూడు వేళ్ళు ఆవిడకి కనపడలేదు, చూపినా. కోడలు మాటల ద్వారా సంగతి గ్రహించి సంభాషణ ప్రారంభించింది.

"అమ్మా! అన్నయ్యకి కుట్టు రాదు కదా— మిషనెందుకే?"

గదిలో పెళ్ళిబేరాలు సాగుతున్నాయి. వెనక వసారాలో తల్లి, కూతురు, మేనత్త ఉన్నారు. కూతురి మాటలు వాళ్ళ చెవి



ఎక్కడ పడతాయోనని గాభరా పడిం దావిడ. "వాళ్ళే, ఊరుకో." కసిరింది మేనత్త.

పెళ్ళి బాగుంది. పెద్దఎత్తున జరిగింది. సంప్రదాయమైన కుటుంబం. అన్నీ అందరికీ నచ్చాయి, కట్నంతప్ప.

• • •

ఆ రాత్రి...

"బాగుంది, నాయనా, నీ వాదం! పెద్ద పెద్దవాళ్ళే పుచ్చుకుంటున్నారు లక్ష కొద్దీ కట్నం. వాళ్ళందరికీ నీ మాత్రం వివేకం లేదా?"

'వివేకం ఉన్నా బాగుండును' అను కున్నాడు పెళ్ళికొడుకు.

"ఎందరి కాళ్ళు పట్టుకుని ప్రతిమాలి అప్పు తెచ్చి కట్నం ఇస్తారో ఆడపిల్ల తండ్రులు! ఆ అప్పులు తీరక, తీర్చలేక మరింకెంత బాధ పడతారో! ఆ కష్టాలకూడు తినడంలో ఏం తృప్తి ఉంది?"

"మర్యాదకోసం చిన్నంతరం, పెద్దంతరం లేకుండా!"

"అవునమ్మా. నువ్వూ కట్నం పుచ్చుకొమ్మంటున్నావు అంటే ఎందుకు? దాని పెళ్ళికి పనికొస్తుం దనేనా? గుంట నాయమ్మ— ఇప్పటికే నలుగుర్ని మేనత్తే చూస్తున్నారు. నీ కట్నమూ వద్దంటే తరువాత దాని పెళ్ళి ఎలా చేస్తాడు?"

"నా గురించి మీ కేం బాధ వద్దు. నా పేరు చెప్పి మరో అమ్మాయి గొంతు కోయద్దు. కట్నం పుచ్చుకోని వాడికే పెళ్ళాడతాను నేను."

"వాడు పెళ్ళాడద్దూ?"

"అడపోతే ఇలాగే ఉంటాను."

"ఈ ప్రతిజ్ఞలకేంలే! నీ పెళ్ళికి కాకపోతే వాడి చదువుకి అయినా. డబ్బు లేదా? ఇది కాకపోతే మరో సంబంధం. కట్నం మాత్రం అయిదు వేలూ పుచ్చుకో వలసిందే. ఏమంటావు?" అబ్బాయిని అడిగింది మామ్మ.

అబ్బాయి ఏమీ అనలేదు. ఏదో అనేటట్టు ఆమె వెళ్ళలేదు. తండ్రి వంక చూశాడు.

"అంతేనమ్మా. నీది పెళ్ళికైనా డబ్బుండాలా, వద్దా? పెళ్ళికి బంగారం పెట్టాలా? పెళ్ళికి పిలిచి నలుగుర్ని ఆదరించాలా? గృహప్రవేశానికి, సత్య నారాయణ వ్రతానికి డబ్బుండాలా? అలు పెళ్ళైన తరువాత ఓ పండుగొస్తే, నాలుగు కొత్త గుడ్డలు నలుగురికీ కొనాలా?" ఒక్కొక్క వాక్యమే విడివిడిగా పలికా డాయన.

"వాళ్ళ కట్నం ఇవ్వద్దు. మనం బంగారం పెట్టద్దు. నలుగుర్ని పిలిచి ఘనంగానే చేస్తే చాలు? కలిగినవాడే వ్రతాలు చేసుకోవచ్చు."

"ఇంక అవి. ఏకేం? నువ్వు చెప్పినట్టు చేస్తే, పెద్దరాన్ని తరవాత అందరూ నా ముఖానమ్మా పేడనీళ్ళు చల్లుతారు."

"పేడనీళ్ళు చల్లరు. ఈ రోజుల్లో ప్రయాణాలూ, ఖర్చులూ తప్పినందుకు, ప్రతిఫలం లేకున్నా కొవ్వెక్కిర లేనందుకు హాయిగా ఇట్టాస్తి 'థాంక్స్' చెబుతారు."

అందరూ కోపంగా చూశారు. అప్పయ్య మాట్లాడలేదు. కోత కన్నీళ్ళతో గదిలోకి పోయి భద్రా తలుపు వేసుకుంది.

• • •

నాలుగేళ్ళయ్యాయి.

ఆ మధ్యాన్నం...

నేటి ఎండ వేడిగానే ఉంది. చెప్పు లేకుండా నడుస్తున్న కాళ్ళు మండుతూనే ఉన్నాయి. గొడుగులేని నెత్తిలు మాడు తూనే ఉన్నాయి. లిమ్మాల్లు, కోక కోతాలు, కమం చెరకురసాలు తాగలేని వాళ్ళు ఆర్చుకుపోతూనే ఉన్నాయి. ఎండతో, ఆకలితో తిరుగుతున్న శరీరాలు నీరసంతో, అలసటతో జోగుతూనే ఉన్నాయి.

ఆ ఎండలో ఉదయం తొమ్మిది గంటలకే నాలుగు ముద్దలు అన్నం తిని సైకిలుమీద బయలుదేరి, ఉత్త కాళ్ళతో ఊరంతా తిరిగి, మండే నెత్తిమీద తువ్వాలుతో ఆ ఇంటి గుమ్మం ఎక్కి కూర్చున్నాడు సీతారామయ్య. చెమట పట్టిన ముఖం తువ్వాలుతో తుడుచు కుని, "అయ్యా! రమణయ్యగారు ఉన్నారా?" అని ఎదురుగా ఉన్న ఆసామీని అడిగాడు.

ఎదురుగుండా కూర్చున్న వ్యక్తి మరింత సన్నంగా, పాలిపోయిన తెల్ల రంగుతో ఉండటం తప్ప, సీతారామయ్య లాగానే ఉన్నాడు. ఆకారంతో కాదు— పోలిక, అవతారంతో.

**కాలం మారుతూన్న మాట నిజం. దానితోపాటు విలువలూ మారుతున్నాయి. సంస్కరణ అనీ, ఆచార సంప్రదాయాలనీ ఆలోచిస్తూ కూర్చున్న పెళ్లికొడుకుల ధరలూ పెరిగిపోతున్నాయి. ఈ మార్పు పేరుతో తిరుగుతూన్న కాలచక్రపు హోరులో ఏ మార్పుకూ నోచుకోనిదల్లా ఆడదాని పెళ్లి ప్రశ్నే.**



అతను సీతారామయ్యను పరిశీలనగా చూస్తూ, "ఎక్కడ చూశాను. ఇంతకీ మీరు. . ." అంటూ జ్ఞాపకం తెచ్చు కోవడానికి ప్రయత్నిస్తుండగానే సీతారామయ్యకి గుర్తు వచ్చింది.

"అవును, బావగారూ! నేనే, సీతారామయ్యని. మా అబ్బాయి కిక్కడి' ట్రాన్స్‌ఫరయింది."

క్షణం వీర్రాజు తటపటాయించాడు— 'బావగారూ' అనడానికి. గొంతు కేదో అడ్డు పడ్డట్టయింది— వారు విన్నంత వరకే. తరవాత మాటలు తోసుకొచ్చాయి, ఏదో ఆత్మీయతతో.

"బావగారూ! ఎలా ఉన్నారు? అమ్మ గారు బాగున్నారా? మా చెల్లాయి? అబ్బాయికి పిల్లలా? మీ అమ్మాయికి పెళ్లి చేశారా?"

సీతారామయ్యకి ఆ రోజుటి ఆశ్చర్యం పోయింది. ఆనందమూ కలిగింది. "మీ దయవల్ల, దేవుడి దయవల్ల ఏదో ఇలా ఉన్నాం. అమ్మ పోయారు. అబ్బాయికి మరో సంబంధం చేశాం. ఇద్దరు పిల్లలు. పిల్లకి సంబంధం నిశ్చయ మైంది. ఈ నెల పదహార్నే ముహూర్తం. మీరు మనమీద మరో భావంతో ఉంటారేమోనని మీ గురించి వాకబు చెయ్యలేదు. లేకపోతే, ఈ ఊరు రాగానే కలిసి ఉందును."

"మరో భావమా! ఏ భావమూ లేదు, బాధ తప్ప. ఆనాడు ఆదరంగా మీ రడిగిన రెండు వేలూ ఎక్కడ తేలునని ఆలోచించాము. కాని. . ."

"అన్నీ ఇప్పుడెందుకు? అమ్మాయికి పెళ్లయిందా? ఏ ఊరు అత్తవారు?"

"అంత భాగ్యంకూడానా! నాలుగేళ్ళ నానా శ్రమా పడ్డాము. పిల్ల వయసు పెరుగుతున్న కొద్దీ సంబంధం కుదరడం మరింత కష్టమయింది. కడకి ఎలాగైతేనేం ఓ సెకండరీ గ్రేడ్ టీచర్ సంబంధం ఖాయమైంది. అయిదు వేలు కట్నం తప్పలేదు. మేమూ ఈ పదహార్నే ముహూర్తం పెట్టుకున్నాం."

"సంతోషం."

"ఏం సంతోషం? దాని పెళ్లికి దాచిన మూడు వేలూ సంబంధాలు చూడడానికీ, నా భార్య జబ్బుకీ అయి పోయాయి. రమణయ్యగారి దగ్గర ఇల్లు తాకట్టుంచి. . ."

సీతారామయ్య ముఖం పాలిపోయింది.

"పోనెండి. ఆ గొడవన్నీ చెప్పి మీ మనస్సు కెందుకు బాధ కలిగించడం? ఏం పనిమీద వచ్చారో, ఏమో!"

"నా? పని. ఏం చెప్పమంటుంది మనకి డబ్బున్న వాళ్ళతో? ఆ పనిమీదే వచ్చాను. చెప్పనైతేం చెప్పారు అబ్బాయి,

అమ్మాయి— కట్నం పుచ్చుకోవద్దని. పుచ్చుకున్నాను, పిల్లాడి పెళ్ళి ఘనంగా చెయ్యాలన్న నా ఆశ తీరడానికి; వాడి పెళ్ళిలో పెళ్ళి ఖర్చు కొంతయినా కలిసి వస్తుందన్న ఆశకొద్దీనూ.

ముగ్గెల్లేదు. వివాహం వేడుకగా చెయ్యాలన్న తాపత్రయమూ తీరలేదు. మృష్టాన్నం తిని, తృప్తిగా తేన్చిన వాళ్ళయినా మనఃస్ఫూర్తిగా మెచ్చుకోలేదు—ఎంత సేపూ వెకాతల లోటుపాట్లు చెప్పుకుంటూ విమర్శించారు తప్ప. పిల్ల పెళ్ళికి మిగిల్చిన కొంత డబ్బూ కాళ్ళొచ్చినట్టు నడిచిపోయింది. ఇప్పుడు అమ్మాయి పెళ్ళి చెయ్యడానికి నానా గడ్డీ కరుస్తున్నాను. పిల్లేమో కట్నం ఇస్తే పెళ్ళే చేసుకోనంటుంది. కట్నం వద్దన్న మగరాయుడే కనపడ్డం లేదు. ఆఖరికి కట్నం ఇస్తున్నట్టు పిల్లకి తెలియనివ్వకుండా ఈ సంబంధం స్థిరపరిచాను. కట్నం విషయం రహస్యంగా ఉంచండని పెళ్ళివారికి చెపితే, 'తరవాత ఏం మోసం చేస్తారో, ఆ డబ్బు ముందే కక్కండి' అని పట్టు పట్టాడు వియ్యంకుడు. అందుకనే వచ్చాను రమణయ్యగారి దగ్గరకు."

"నిజమే. మన బారసాలలూ, పెళ్ళిళ్ళూ, దినవారాలూ, తద్దినాలూ సర్వం డబ్బుతోనే ముడిపడి ఉన్నాయి. మన దగ్గర డబ్బు లేదు. ఉన్నవల్లా వదులుకోలేని ఆచారాలూ, లేనిపోని గొప్పలకి పోవాలనే ఉబలాటమూను.

చూస్తూ ఉండండి. మనం ఇళ్ళు తాకట్టుంచి డబ్బు ఎవళ్ళ చేత పోస్తున్నామో ఆ మగపెళ్ళివారు ఆ డబ్బు వడ్డీంతో సహ మరో షావుకారికేనా చెల్లించుకుంటారు, లేదా కొన్నాళ్ళ తరవాత వెత్తిన వెంగేసుకుని వాళ్ళమ్మాయిల పెళ్ళిళ్ళ వేళకు మన లాగే 'ముష్టి'కి బయలుదేరతారు. కలిగిన వాళ్ళు కల్పించుకున్న ముచ్చట్లు మనంకూడా పాటించాలని ప్రాకులాడితే ఫలితం ఇంకోలా ఉండేందుకు వీల్లేదు."

"అంతే. వీరు తవంతట తాము పల్లానికి పోతుంది. డబ్బు మనంతట మనం ఉన్న వాళ్ళ దగ్గరికి చేరవేస్తాం."

ఆ రాత్రి . . .

రమణయ్యగారు కర్పూర తాంబూలం నములుతూ పట్టుపాముపుమీద కూర్చుని ఉన్నారు. అప్పుడే ఐరావతం లాటి ఆయన అర్ధాంగి శయ్యాగృహంలో కాలు మోపారు.

"ఏమండీ, ముచ్చటగా ఉన్నాయండీ నగలు. కాని, ఒకటే నరిపోవడం లేదు. అన్నీ కరిగించేసి వంకీల వడ్డాణం చేయించుకోనా?" అని ముసిముసిగా అడిగారు, భర్తగారి పక్కన పక్కమీద చేరుతూ.

"మరి అంత తొందరేం! ఒక్క రెండేళ్ళు ఆగు. మన క్రిందే జమయిపోతాయి. రెండేళ్ళే అయింది— సీతారామయ్య అని— వారి కొత్త కోడలికి చేయించారా నగలు. కూతురు పెళ్ళికి కొడుకు పెట్టిన లోను డబ్బు చాలక ఇవి మన దగ్గర తాకట్టుంచి కొంత సొమ్ము తీసుకెళ్ళారు."

"అబ్బ, రెండేళ్ళే!" నిట్టూర్చారావిడ అతి భారంగా.

"పోనీ, రేపే చేయించుకో వడ్డాణం. ఆ మాత్రం దానికి ఈ నగలే కరిగించాలా? చిన్నమ్మాయి పెళ్ళికి ఈ నగలు పెట్టేద్దాం. మన వీథిలో వీర్రాజుగారి ఇల్లు ఉంది. ఎరుగుదువు కదా? దేవుడు మేలు చేస్తే ఆ ఇల్లు అల్లుడు పేర రాసేయచ్చు నా వేళకి."

"ఎంత ముందుచూపండీ మీకు!" ఆవిడ మురిసిపోతూ అని, కబంధుడిలా చేతులు చాచి, లోకంలోని ధనరాసులన్నిటినీ చేతుల్లోకి తీసుకుంటున్నట్టు రమణయ్యగారిని కౌగిలించుకున్నారు. *

# మార్గదర్శులు

55



## పయనించే నౌకమీద దిగిన మొదటి విమానం

సముద్రయానం సాగిస్తున్న నౌక మీద దిగిన మొదటి విమానానికి చోదకత్వం వహించిన ఘనత బ్రిటిష్ నౌకాబలానికి చెందిన వైమానికుడు స్క్వాడ్రన్ లీడర్ ఇ. హెచ్. డన్నింగుకు లభించింది. ఈ సంఘటన 1917 ఆగష్టు 3 న జరిగింది.

ఆ నౌక బ్రిటిష్ యుద్ధ నౌక ఫ్యూరియస్. ఆ నౌక ఉపరితలంలో ముందుభాగంలో కర్రతో 200 అడుగుల డెక్ నిర్మించాడు. ఆ డెక్‌కు సరిగా వెనక, విమానం దిగడానికి అడ్డంగా నౌక 'సూపర్ స్ట్రక్చర్' ఉంది. బైప్లేన్ 'పప్'కు డన్నింగు చోదకత్వం వహించాడు.

ఫ్యూరియస్ 26 నాట్ల ( సముద్రపు మైళ్ళు ) వేగంతో — 21 నాట్ల వేగంతో వీచే గాలికి ఎదురుగా పోతూ ఉంది. డన్నింగు విమానాన్ని నౌకకు పక్కగా డెక్‌తో సమానమైన ఎత్తుకు తీసుకొని వచ్చాడు. 'బ్రిడ్జి' దాటి, విమానం దిగడానికి ఏర్పాటయిన 'డెక్'తో సమానంగా వచ్చాడు. అదే గడ్డు సమయం. ఆ సమయంలో డన్నింగు విమానాన్ని పక్కకు, డెక్ మీదికి మళ్ళించి, ఇంజను ఆపుచేశాడు. డెక్ మీద నిరీక్షిస్తూ ఉన్న తోటి విమాన చోదకులు ముందుకు పరుగెత్తిపోయి, విమానం రెక్కలకు, తోకకు కట్టిన తోలు పటకాలు పట్టుకొని, విమానాన్ని సురక్షితంగా ఆపుచేశారు.

కొంది రోజుల తరవాత అంతకన్నా వేగంగా గాలి వీచేటప్పుడు, తోలు పటకాల సహాయం లేకుండా మళ్ళీ విమానాన్ని నౌక మీద దింపడానికి చేసిన ప్రయత్నం విఫలం కాగా డన్నింగు సముద్రంలో మునిగి ప్రాణం కోల్పోయాడు.